
# మిడ్‌నైట్ ఛానెల్

## మోహం

బొమ్మిడి అప్పారావు

బావ తనవంకే తదేక దీక్షతో చూస్తున్న విషయం చాలా సేపు గమనించలేదు జాహ్నవి. వంట త్వరగా ముగించే ప్రయత్నంలో పమిట జారిపోయిన సంగతి కూడా గమనించకుండా హడావిడిగా వంట గదిలో తిరుగుతున్న జాహ్నవి — అంతకు అయిదు నిమిషాల క్రితమే ప్రభాకర్ వంట గది లోకి ప్రవేశించాడని, తనని నఖశిఖ పర్యంతం కళ్లు పరీక్ష చేస్తున్నాడని ఊహించలేదు.



ఎందుకో గుమ్మం వైపు చూసేసరికి గుమ్మం పొడవునా నిలబడి ఉన్నాడు ప్రభాకర్. పమిట జారిపోవటంతో బాటు, లంగా మోకాలివరకు [illegible] చివర్లు బొడ్లో దోపుకుని ఉంది. ఆ స్థితిలో తనని [illegible] చూశాడన్న విషయం గ్రహింపుకు రాగానే ఆమె తల లజ్జా భారంతో కుంగిపోయింది.

ప్రభాకర్ ఆమె చూపులకు తొట్రుబడి ''అహ, కేరియర్ సర్దేశావేమో కనుక్కుందామని...'' అంటూ నాన్చేశాడు.

జాహ్నవి దుస్తుల్ని సరిచేసుకుని ''ఇంకో పది నిమిషాల్లో అయిపోతుంది బావా... కాసేపు హాల్లో కూచుంటావా?'' అన్నది స్టౌమీది గిన్నెలు సరిచూసు కుంటూ.

ప్రభాకర్ వెంటనే అక్కడ్నుంచి కదల్లేదు. అంత క్రితం తను అర్ధనగ్నంగా చూసిన జాహ్నవి రూపం అతని కళ్ళ ముందు నుంచి పూర్తిగా తొలగిపోలేదు. కళ్ళ ముందు నిండు యవ్వనంతో, అపురూప సౌంద ర్యంతో ప్రతి అవయవంలోను పరిపూర్ణత నింపుకున్న

జాహ్నవి లావణ్యం అతన్ని కళ్ళు తిప్పుకోకుండా చేస్తోంది.

జాహ్నవికి ఆ క్షణంలో బావ మీద చాలా కోపం వచ్చింది. ఏమిటీ మనిషి, కనీస సంస్కారమైనా లేకుండా, జీవితంలో మొదటి సారిగా ఆడదాన్ని చూస్తున్న వాడిలా కళ్ళప్పగించి చూస్తాడు!? ఇలాంటి వాడితో ఎలా వేగుతోంది అక్క!? హాస్పిటల్లో బెడ్ మీదున్న అక్క శారద మీద జాలేసింది జాహ్నవికి.

అక్కకు పెళ్ళయి మూడు సంవత్సరాలయింది. ఇంకా పిల్లలు కలగలేదు. గత కొద్ది రోజులుగా అక్కకు పొత్తి కడుపులో నొప్పి రావటం, అది రోజు రోజుకీ ఎక్కువ కావటంతో డాక్టరుకు చూపిస్తే 'అపెండిసైటిస్' అన్నారు. ఆపరేషన్ చేయాలన్నారు. బావ అమ్మను సాయం రమ్మన్నాడు. బావ తరఫున ఆడ వాళ్ళెవరూ లేకపోవటంతో అమ్మకు తప్పలేదు.

అయితే, హాస్పిటల్లో అమ్మ - అక్క అవసరాలు చూడవలసి రావటంతో ఇంటి దగ్గర వంటా, వార్పూ చూడటానికి తాను కూడా రావలసి వచ్చింది. అసలు అక్కని తమ ఊరు తీసుకెళ్ళి ఆపరేషన్ చేయిద్దామంటే తమది పల్లె, పట్నం కాని ఊరు. వైద్య సదుపాయం అంతంత మాత్రం. ఆపరేషన్ వసతుల్లేవు. తప్పనిసరి పరిస్థితుల్లో బావ ఉద్యోగం చేస్తున్న రాజమండ్రి వెళ్ళక తప్పలేదు.

తను క్రితం రాత్రే తమ ఊర్నించి రాజమండ్రి వచ్చింది. నిన్ననే ఆపరేషన్ కూడా జరిగింది. తను ఇంటి దగ్గరుండి అక్కకు కావలసిన పథ్యం వగైరా తయారు చేయటం, బావకు, అమ్మకు భోజన సదుపాయాలు చూడటం, హాస్పిటల్లో ఉంటున్న అమ్మకు, అక్కకు కావలసిన వాటిని అమర్చి బావతో పంపటం - ఈ పనులతో తలమునకలై పోతోంది.

అమ్మకు కేరియర్ సర్దుతూ బావ మనస్తత్వం గురించి అతని ప్రవర్తన గురించి ఆలోచిస్తోంది జాహ్నవి.

''కాస్త కాఫీ ఇస్తావా జాహ్నవీ...'' అంటూ, మళ్ళీ వంట గది దగ్గరకొచ్చి నిల్చున్న బావ ముఖం లోకి చూడటానికి మనస్కరించలేదు జాహ్నవికి.

''అలాగే హాల్లోకి తెస్తాను'' అన్నది ముక్తసరిగా.

అతను ఇష్టంలేనట్టు కదిలాడు అక్కణ్నుంచి. ఇలా అనుక్షణం తనను వేటగాడి చూపులతో వేధిస్తుంటే తనిక్కడ ఎలా ఉండగలదు? ఇంకా అక్క ఇంటికి రావటానికి అయిదారు రోజులు పడుతుంది. అంతవరకు తను ఒంటరిగా ఈ ఇంట్లో... అమ్మో, వీల్లేదు. తనే హాస్పిటల్లో అక్క దగ్గరుండి అమ్మను ఇక్కడికి పంపించటమే సేఫ్టీ! కాని... అక్క ఎందుకు వచ్చేశావని నిలదీసి అడిగితే తనేం చెప్తుంది? బావ ప్రవర్తన బావుండలేదని ఎలా చెప్పగలదు? అయినా బావ అలా చూస్తున్నాడే గాని తననేం చెయ్యలేదు కదా! తనే, లేనిపోనివన్నీ ఊహించుకుని బెదిరిపోతున్నదేమో...!

''ఇదిగో బావా కాఫీ! ఇదిగో కారియర్. ఇందులో అమ్మకు భోజనం పెట్టాను. ఈ బాస్కెట్‌లో అక్కకు బ్రెడ్, పళ్ళు, ఫ్లాస్క్‌లో కాఫీ పెట్టాను. అక్కకు అన్నం ఎప్పట్నుంచి పెట్టవచ్చో కనుక్కో...'' పొడిగా చెప్పేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

అయిదు నిమిషాల తర్వాత ''నే వెళ్తున్నాను జాహ్నవీ!'' అన్న బావ మాట వినిపించి అక్కణ్నుంచే ''అలాగే!'' అని సమాధానమిచ్చింది జాహ్నవి.

తర్వాత వంటిల్లు సర్ది, వీధి తలుపులు బిగించి, స్నానం ముగించి, ఫ్రెష్‌గా దుస్తులు మార్చుకుని ఈజీ ఛెయిర్లో నడుము వాల్చేసరికి ప్రభాకర్ స్కూటర్ ఆగిన శబ్దం వినిపించింది. అతనికి భోజనం వడ్డించాలి. ఆఫీసుకు సెలవు పెట్టమంటే ఏదో పుట్టి మునిగిపోయే ఇన్‌స్పెక్షన్ ఉందని సెలవు ఇవ్వరని ఏదేదో చెప్పుకొచ్చాడు. ఇలాంటి అవసరమైన పని ఉన్నప్పుడు కూడా ఆఫీసుకు వెళ్ళిపోవాలా? ఏమిటో ఈ మనిషి!?






## మాధురీ మాట!

*మాధురీలో ఉండే 'పవిత్ర' అందాలని (అనిన నేమి?) కడు రమ్యంగా వెండితెరమీద లిఖిస్తున్నా! అంటూ ఎం.ఎఫ్ హుస్సేన్ పదే పదే చెబుతున్నాడొపక్క. మరోపక్క మాధురీ కూడా 'గజగామిని' – స్త్రీ ప్రధానాంశంగా ఉండే సిన్మా అనీ, ఆ సిన్మాలో హీరోయిన్ పాత్ర ఎంతో సున్నితమైందనీ, దృఢమైందనీ, పవిత్రమైందనీ ఏంటేంటో చెబుతూ స్టేట్‌మెంట్స్ ఇస్తోంది. ఈ ఫీట్టింగులు మనకి గాసిప్పులు రాయడానికి భలే పనికొస్తుంది లెమ్మని బాలీవుడ్ విలేకరులు చంకలు గుద్దుకుంటున్నారే – ఆ మాటేంటీ అని మాధురీదీక్షిత్‌ని అడిగితే 'కొందరు వారి పెన్నుల్లో సిరా వాడకుండా విషాన్ని పోసి మరీ రాస్తున్నారు. వారు రాసేవి ఇలాగాక మరెలా ఉంటాయి' అని రుసరుసలాడ్తూ 'భారువైన డైలాగొటి పారేసింది! అయినా, 'పవిత్రం', 'పవిత్రం' అంటూ ఒహటే స్టేట్‌మెంట్స్ పారేస్తూ, ఒకే నెల్లో రెండుసార్లు అమెరికాకి ట్రిప్పులేస్తే రాయరా?*

అన్నం వడ్డిస్తుంటే ''నువ్వు కూడా నాతో భోంచెయ్యకూడదా జాహ్నవీ!'' అన్నాడు ప్రభాకర్ ఆమె వంక నిర్లజ్జగా చూస్తూ.

''నాకీ టైంలో అలవాటు లేదు. మరో గంట పోవాలి'' అన్నది జాహ్నవి.

'నువ్వు చాలా అందంగా వుంటావు జాహ్నవీ!' అన్నాడు ప్రభాకర్ అన్నం కలుపుకుంటూ.

జాహ్నవి గుండె ఝల్లుమన్నది. ఇతనేమిటి, ఇలా మొదలు పెట్టాడు?

''మీ అక్కను నేను చూసిన సమయంలో నువ్వు నా కళ్ళబడకుండా మీ వాళ్ళు జాగ్రత్త తీసుకున్నారనుకుంటాను. లేకుంటే నేను నిన్నే పెళ్ళి చేసుకుంటానని పట్టుబట్టి ఉండేవాణ్ని!'' అన్నాడు.

జాహ్నవికి చాలా కోపం వచ్చింది. అయినా నిగ్రహించుకున్నది. అతనికి సమాధానం చెప్పాలనిపించలేదు.

''నువ్వేమో ఎమ్మెస్సీ చేసేశావు. లెక్చరర్‌గా మంచి జాబ్ పొజిషన్‌లోకి వెళ్తావు... నువ్వు బాగా చదువుకుని, మీ అక్కనేమిటి ఇంటర్‌తో ఆపేసి కూచోబెట్టేశారు!?'' అన్నాడు.

''అక్క తను పైకి చదవనంది. అందుకనే పెళ్ళి సంబంధాలు చూడటం మొదలెట్టారు. అయినా అక్క చదువులో డల్. మేమిద్దరం ఒకే క్లాసు చదివేవాళ్ళం. అక్క టెన్త్ తప్పింది. నేనో సంవత్సరం ముందు కెళ్ళి పోయాను కూడా!'' చెప్పింది జాహ్నవి.

''ఏనీవే, నీ కాబోయే భర్త అదృష్టవంతుడు'' అన్నాడు ప్రభాకర్ జలసీగా.

'నా కాబోయే భర్త కాదు – నేనే అదృష్టవంతురాల్ని!' అనుకున్నది మనసులో జాహ్నవి. పైసా కట్నం లేకుండా తనని కోరి పెళ్ళి చేసుకోబోతున్న ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ శ్రీకాంత్ మెదిలాడామె కళ్ళల్లో.

''ఫస్ట్ షో ఏదైనా పిక్చర్ కెళ్దాం – రెడీగా ఉండు జాహ్నవీ!'' అన్నాడు ప్రభాకర్ భోజనం ముగించి.

''సారీ బావా నేను పిక్చర్స్ చూడను'' ఖచ్చితంగా చెప్పేసింది జాహ్నవి.

''పోనీ, నాకు కంపెనీ ఇవ్వటానికి రాకూడదా...?'' అన్నాడు ప్రభాకర్. మరోసారి సారీ చెప్పేసింది.

అతను కోపంగా లేచి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

వీధి తలుపు మూసి గడియ పెట్టి వచ్చి సోఫాలో కూచుంది జాహ్నవి. బావది వక్రబుద్ధి అని తెలిపోయింది. తన అంచనా సరైనదైతే అక్క ఇతని వల్ల సుఖపడటం లేదు. కట్నం మీది ఆశతో అక్కను పెళ్ళి చేసుకున్నట్టున్నాడు. అక్క అనాకారి కాదు, కురూపి అంతకన్నా కాదు. తనంత కాకున్నా అందంగానే ఉంటుంది. అయితే, ఆకర్షణీయంగా అలంకరించుకోవటం ఆమెకు నచ్చదు. చాలా సింపుల్‌గా ఉండాలనుకుంటుంది. బావ మనస్తత్వం అందుకు పూర్తిగా వ్యతిరేకంలా ఉంది.

సాయంత్రం ప్రభాకర్ వచ్చేవరకు ఏవేవో పిచ్చి ఆలోచనలతో గడిపింది జాహ్నవి. అతనికి కాఫీ తయారుచేసి ఇచ్చింది. అందుకుంటూ కావాలని ఆమె చేతిని మృదువుగా తాకి, ''అలా కూచో జాహ్నవీ!'' అన్నాడు ప్రభాకర్.

అతని స్పర్శకు గొంగళి పురుగు పాకినట్టనిపించింది ఆమెకు. ''నాకు వంటింట్లో పనుంది'' అని వెళ్ళిపోయింది.

ఆమె ఇలా వంటింట్లో అడుగుపెట్టిందో లేదో, ఇంతలోనే ఆమెను అమాంతం వెనకనుంచి రెండు చేతులు వాటేసుకున్నాయి. అదిరిపడి వెనక్కు చూసింది.

నవ్వుతూ ప్రభాకర్!

''ఏంటిది బావా, వదులు... నీకు మతిపోయినట్టుంది'' అన్నది సీరియస్‌గా.

''మతిపోవటమే కాదు, పిచ్చెత్తి పోతోంది'' అంటూ ఆమెను గాఢంగా బంధించి తన వైపు తిప్పుకున్నాడు ప్రభాకర్. ఆమె పెదాలమీద బలంగా, మొరటుగా ముద్దు పెట్టుకున్నాడు.

''ఛీ!'' అంటూ బలంగా తోసెయ్యబోయింది. కాని, ప్రభాకర్ తన పట్టు వదల్లేదు. ఆమెను ఒళ్ళంతా తడుముతూ ఉన్మాదిలా ముద్దుల్తో ముంచెత్తుతున్నాడు.

''బావా, వదులు... వదలకపోతే ఏం చేస్తానో నాకే తెలీదు. వదులు బావా! అక్క ఓ పక్క హాస్పిటల్లో ఉంటే, నువ్విలా ప్రవర్తించటం అమానుషం. నా పెళ్ళి కూడా నిర్ణయమైపోయింది. నేను పరాయిదాన్ని. నన్ను కలుషితం చెయ్యకు'' ప్రాధేయపడుతోంది జాహ్నవి.

ప్రభాకర్ ఆమె మాటల్ని పెడచెవిన పెట్టి అమాంతం ఆమెను నేల మీద పరుండబెట్టాడు. ఆమెను పెనవేసుకు పోయాడు. ఆమె గుండెలను, ముఖాన్ని ఉన్మాదిలా రుద్దుకుంటూ తాకకూడని మెత్తని ప్రదేశాల్లో తాకుతూ వివస్త్రను చెయ్యటానికి ప్రయత్నిస్తున్నాడు.

జాహ్నవి తన శాయశక్తులా అతని పైశాచిక కృత్యాలను ప్రతిఘటిస్తోంది. అతని పశుబలం ముందు నిస్సహాయురాలిలా ఉండిపోకుండా అతన్ని మోకాళ్ళతో నెడుతూ, అతనికేమాత్రం అవకాశమివ్వకుండా తీవ్రంగా ఎదుర్కొంటోంది.

ప్రభాకర్‌లోని కామపిశాచం కోరలు చాస్తోంది. ఆమె పట్ల వెర్రితలలు వేసిన మోహం – రాక్షసత్వానికి తోడయ్యింది. మొండిగా, బలంగా ఆమె నడిమి పడుతున్నాడు. ఆమె సున్నితమైన ముఖంమీద అతని గోటిగాట్లు! ఆమె కోమలమైన శరీర భాగాల మీద అతను వికృతంగా, పైశాచికంగా దాడి చేస్తుంటే చిగురాకులా ఒణికిపోతూ అతనికి చేతులు జోడించి దండం పెడుతోంది.

''బావా... నీకు చెల్లెలు లాంటిదాన్ని. నన్ను పాడు చెయ్యకు. నా జీవితాన్ని నాశనం చెయ్యకు. అక్క ముఖం చూసి నన్ను వదిలెయ్యి. నాకు శ్రీకాంత్ గారితో పెళ్ళి నిశ్చయమైపోయింది. నా నూరేళ్ళ జీవితం నిర్దాక్షిణ్యంగా నలిపెయ్యకు'' వేడుకుంటోంది.

''ఒక్కసారి నా కోరిక తీర్చినంత మాత్రాన నీ సొమ్మేంపోదు. ఎలాగూ పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతున్నావు కాబట్టి మనిద్దరి సంగతి మన మధ్యనే ఉండిపోతుంది. బెట్టు చేయక లొంగిపో!''

అప్పటికే ముడంకెలా ముడుచుకుపోయి, కాళ్ళు ముడిచేసి అతనికేమాత్రం అవకాశమివ్వకుండా నేలకు కరిచి పెట్టుకు పోయింది జాహ్నవి. ఏమాత్రం వీలు చిక్కినా చేతికందేంత దూరంలో ఉన్న కూరలు తరిగే కత్తి నందుకోవటానికే చూస్తోంది. కాని కాళ్ళమీద, చేతుల మీద అదిమి పట్టి అరంగుళం దూరం కూడా జరగనివ్వటం లేదు ప్రభాకర్.

ఆమెనెలాగైనా అనుభవించి తీరాలని ప్రభాకర్, అతన్ని చంపి తను చచ్చిపోవాలనే దృఢ నిశ్చయంతో జాహ్నవి - బుసలు కొడ్తున్నారు.

చివరకు ప్రభాకర్ పశుబలమే నెగ్గింది. అతనామె రెండు కాళ్ళను బలంగా పట్టి లాగేశాడు. ఆమెను ఒడిసి పట్టుకుని తన వైపు అదుముకుంటున్నాడు.

సరిగ్గా అదే సమయంలో కాలింగ్ బెల్ మోగింది.

ఇక ఆశ వదిలేసుకుని, దుఃఖాన్ని కంఠంలో అదిమిపట్టి అతనికి లొంగిపోక తప్పదని నిరాశ పడిపోతున్న జాహ్నవి చెవుల్లో అమృతం కురిసినట్టుగా వినిపించింది కాలింగ్ బెల్ శబ్దం!

అయినా ఆమెను వదల్లేదు ప్రభాకర్. కాలింగ్ బెల్ మళ్ళీ మోగింది. ఈసారి మరికాస్త ఎక్కువసేపు మోగింది.


దాంతోబాటు ఒక్కసారిగా జాహ్నవి గొంతు చించుకుని అరచింది - ''రక్షించండి...'' అంటూ.

ఒక్కసారిగా ఆమెను వదిలేసి ఎగిరి పక్కకు తూలాడు ప్రభాకర్. కారణం, అతను కాలింగ్ బెల్ శబ్దానికి కలవరపడుతున్న అదను చూసి అతన్ని మోకాళ్ళతో కుమ్మింది జాహ్నవి.

తగలకూడని చోట తగలటంతో ప్రభాకర్ బాధతో మెలికలు తిరిగిపోతుంటే, ఒక్క ఉదుటున పరుగెత్తి తలుపు తీసింది జాహ్నవి.

ఎదురుగా ఆమె తండ్రి నిల్చుని ఉన్నాడు!

అందాకా దాచుకున్న దుఃఖం కట్టలు తెంచుకుని వచ్చేసింది. చటుక్కున లోనికొచ్చి తలుపులు మూసేశాడు- భాస్కరరావు - ఆమె తండ్రి. కూతురు దాదాపు అర్థనగ్నంగా పరుగెత్తుకొచ్చిన దృశ్యం ఆ కన్న తండ్రి గుండెల్లో శూలంలా దిగబడింది.




''ఏమిటమ్మా ఇది? ఏమిటీ ఘోరం?'' అరిచాడాయన.

అప్పటికి చీర సరిగ్గా కట్టుకుని భుజాల మీదుగా నిండుగా కప్పుకుంది జాహ్నవి.

''మనం వెంటనే వెళ్ళిపోవాలి నాన్న గారూ! మీరు రావటం ఓ క్షణం ఆలస్యమైతే మీ కూతురు జీవితం నాశనమై పోయుండేది. మీరు నా శవాన్ని చూసి ఉండేవారు. వీడు మనిషి కాదు నాన్నగారూ, రాక్షసుడు!'' రొప్పుతోంది జాహ్నవి.

వంట గదిలో ఇంకా బాధతో మెలికలు తిరుగుతూ మూలుగుతూనే ఉన్నాడు ప్రభాకర్!

''బట్టలు మార్చుకో తల్లీ! మనం వెంటనే హాస్పిటల్‌కు వెళ్దాం'' అన్నాడు భాస్కరరావు.

రెండు నిమిషాల్లో దుస్తులు మార్చుకుని, ముఖం శుభ్రంగా కడుక్కుని, జుట్టు దువ్వుకుని వచ్చేసింది జాహ్నవి.

ఇద్దరు ఆటో ఎక్కారు.

''ఈ విషయం ఏమాత్రం అక్కతోగాని, మీ అమ్మతోగాని చెప్పనని నాకు మాటివ్వు తల్లీ!'' అన్నాడు భాస్కరరావు; ''నీ అక్క కాపురం నాశనం కాకూడదు.''

''నాన్నగారూ, ఏమిటి మీరనేది? ఆ రాక్షసుడితో ఇంకా అక్క కాపురం చెయ్యాలా?'' ఆవేశంగా అడిగింది జాహ్నవి.

''ఏం చేస్తాం తల్లీ, మగాడి అహంకారానికి అనాదిగా స్త్రీ బలవుతూనే ఉంది. ఇక భవిష్యత్తులో కూడా ఎప్పుడూ ఈ విషయం బయటకు రానివ్వకు. శ్రీకాంత్‌కి అసలే తెలియకూడదు.''

''నేనాయన దగ్గర దాచలేను, జరిగింది జరిగినట్టు చెప్పేస్తాను. నిజాన్ని దాచి మోసం చెయ్యలేను.''

''అందుకే నీ దగ్గర ముందుగా మాట తీసుకుంటున్నాను. ఎంత ఉన్నత విద్యలు చదివినా, ఎంత గొప్ప వాడయినా, మగాడు కొన్ని విషయాల్లో అనుమానాన్ని, జెలసీని జయించలేడమ్మా! నీవు పవిత్రురాలి వయినప్పుడు ఆ పీడకల గురించి అతనికి చెప్పి కలత పెట్టటం దేనికి? నీవు కలత చెందడం దేనికి? ఈ క్షణంతోనే అదంతా మరచిపో'' భాస్కరరావులోని అనుభవజ్ఞుడు చెప్పుకు పోతున్నాడు.

''నేను మనింటికి వచ్చేస్తానుగా! మరి అక్క దగ్గర ఎవరుంటారు?''

''అక్కకు మనతోబాటు మనవూరు తీసుకు వెళ్ళిపోదాం. డాక్టరుతో మాట్లాడి అన్నీ సరిచేస్తాను కదా! టాక్సీలో జాగ్రత్తగా తీసుకు వెళ్దాం. అవసరమైతే ఓ వారం రోజులు పోయాక మళ్ళీ తీసుకు వచ్చి పరీక్ష చేయించి అవసరమైన మందులు తీసుకుందాం. అవన్నీ ఏర్పాటు చేసి మళ్ళీ వెనక్కు వెళ్ళి ప్రభాకర్‌తో చెప్పి ఆ తర్వాత అందరం మనింటికి వెళ్ళిపోదాం'' అన్నాడు భాస్కరరావు.

''మళ్ళీ ఆ దౌర్భాగ్యుడి ముఖం చూస్తావా నాన్నా?'' ఆవేశంగా అన్నది జాహ్నవి.

భాస్కరరావు వేదాంతిలా నవ్వి ''ఆడపిల్ల నిప్పు కున్నాక తప్పుతుందా తల్లీ!?'' అన్నాడు.

హాస్పిటల్ చేర్తుండగా కూతురు తల నిమురుతూ, ''నువ్వు నాకు మాటిచ్చావు తల్లీ, మరచిపోవద్దు!'' అన్నాడు.

జాహ్నవి తలూపింది.